ప్రతిష్ఠాత్మకంగా ఏ.పీ.పీ.ఎస్.సీ పరీక్షలు

జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: నేటి నుండి వచ్చే నెల 6 వరకు జరగనున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షలను జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు అధికారులకు పిలుపునిచ్చారు. ఏపిపిఎస్సి పరీక్షల నిర్వహణపై సమన్వయ కమిటీ సమావేశం డిఆర్ఓ అధ్యక్షతన ఆదివారం ఆయన ఛాంబరులో జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఏపిపిఎస్సి ఈనెల 25 నుండి అక్టోబర్ 6 వరకు 11 రకాల పరీక్షలను నిర్వహించనుందని అన్నారు. ఇందులో జిల్లా ప్రొబేషన్ అధికారి, టెక్నికల్ అసిస్టెంట్, అసిస్టెంట్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్, జూనియర్ ట్రాన్సలేటర్, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్,ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్, సివిల్ అసిస్టెంట్ సర్జన్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్,నాన్ గజిటెడ్, గ్రూప్ 4 వంటి పరీక్షలున్నట్లు తెలిపారు. ఇవి పూర్తిగా కంప్యూటర్ బేస్డ్ పరీక్షలని, ఎచ్చెర్లలోని శ్రీవెంకటేశ్వర, శ్రీ శివాని ఇంజినీరింగ్ కళాశాలల్లో పరీక్షలు నిర్వహించబడ తాయని అన్నారు. ఉదయం 9.30గం.ల నుండి మధ్యాహ్నం 12.00 గం.ల వరకు, మధ్యాహ్నం 2.30 గం.ల నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు రెండు షిఫ్ట్ లలో పరీక్షలు జరగనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి గంట ముందే హాజరుకావాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అలసత్వం,అసౌకర్యం కలగ కుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తేల్చి చెప్పారు. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్, త్రాగునీరు, విద్యుత్ అంతరాయం లేకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు.అభ్యర్థుల కొరకు ప్రత్యేక ఆర్.టి.సి బస్సులు నడపాలని ఆదేశించారు.ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డులు తప్పనిసరిగా ఉండాలని, కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లుచేయాలని స్పష్టం చేశారు. అధికారులకు అప్పగించిన విధులను సమన్వయంతో సక్రమంగా నిర్వహించి, పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏ.పి.పి.ఎస్.సి అసిస్టెంట్ సెక్రెటరీ బి.సిహెచ్.కుమార్ రాజు,సెక్షన్ ఆఫీసర్ డి.ప్రశాంత్ కుమార్, అడిషనల్ ఎస్.పి జె.తిప్పేస్వామి, ఎచెర్ల తహసీల్దార్ సత్యనారాయణ, హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు శ్రీకాంత్, ఉప తహసీల్దారులు ఆర్.శ్రీనివాసరావు, త్రినాధ రావు, శ్రీవెంకటేశ్వర, శివానీ ఇంజినీరింగ్ కళాశాలలు, వివిధ శాఖల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్రస్థాయి స్కూల్స్ ర్యాంకింగ్ చదరంగం పోటీలు

విశాలాంధ్ర-రణస్థలం : ఆదివారం రణస్థలంలోని ఎన్ఈఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ వేదికగా నిర్వహించినటువంటి రాష్ట్రస్థాయి పాఠశాలల బాలురు బాలికల చదరంగం పోటీలు అట్టహాసంగా సాగాయి. రాష్ట్ర నలుమూలల నుండి 60 స్కూల్స్ నుండి 200 మంది క్రీడాకారులు తరలి వచ్చారు. ఇందులో ఇంటర్నేషనల్ రేటెడ్ క్రీడాకారులు, స్టేట్ లెవెల్ క్రీడాకారులతో పాటు వర్ధమాన క్రీడాకారులు పాల్గొన్నారు. ఐదు రౌండ్ల పాటు సాగిన ఈ పోటీల్లో వివిధ జిల్లాల క్రీడాకారులు నువ్వా నేనా అన్నట్టు హరా హెరీగా తలపడ్డారు. ఈ పోటీలను ఎన్ఈఆర్ స్కూల్ చైర్మన్ ఎన్. ఈశ్వర రావు మొదటి ఎత్తు వేసి ప్రారంభించారు. అదేవిధంగా బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ ఈ ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ చైర్మన్ ఎన్.ఈశ్వరరావు, డైరెక్టర్ తేజ, ఆంధ్ర చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెవివి శర్మగా, రాష్ట్ర కార్యదర్శి సనపల భీమారావు, స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ సుధీర్, చెస్ అసోసియేషన్ కోశాధికారి జ్వాలాముఖి, జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు బగాది కిషోర్, కార్యదర్శి జామి రమేష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఉదయ్ కుమార్ నాయుడు, సీనియర్ నేషనల్ ఆర్బిటర్ చలపతిరావు, సీనియర్ కోచ్ అభినవ్ తదితరులు పాల్గొని విజేతలకు వివిధ కేటగిరీల్లో ఎంపికైన క్రీడాకారులు జాతీయస్థాయి పాఠశాలల చదరంగం పోటీలకు ఎంపికయ్యారు. అదే విధంగా ప్రతి కేటగిరీ నుండి పదిమంది చొప్పున 60

మంది క్రీడాకారులు ర్యాంకింగ్ పొందారు. అలాగే ఎన్ ఈ ఆర్ స్కూలు నుండి మూడవ స్థానం సాధించినటువంటి లక్ష్మీ ప్రణవి యూ-10 కేటగిరీలో ఎంపికైంది బహుమతులు ప్రధానం చేశారు. ఆంధ్రప్రదేశ్ లో జరిగినటువంటి మొట్టమొదటి స్కూల్స్ ర్యాంకింగ్ టోర్నమెంట్ ఇదే కావడం విశేషం. పెద్ద సంఖ్యలో హాజరైన క్రీడాకారులకు మరియు వారి తల్లిదండ్రులకు కోచ్ లకు వివిధ పాఠశాలల నుంచి వచ్చిన పిఈటిలకు అందరికీ వసతి మరియు భోజన సౌకర్యం కల్పించినటువంటి ఎన్ ఈ ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ వారికి వివిధ జిల్లాల అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.

జగనన్న కాలనీ ఇళ్ల స్థలాలు ఇప్పించి న్యాయం చేయాలి

నకిలీ పట్టాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కవిటి: జగనన్న కాలనీ ఇంటి స్థలాలు తమకు ఇప్పించి న్యాయం చేయాలని అలాగే నకిలీ పట్టాలు సృష్టించి న వారిపై తగు చర్యలు తీసుకోవాలని కొజ్జిరియా గ్రామస్తులు ఆదివారం నిరసనగలం వ్యక్తం చేశారు. ఈ మేరకు కొజ్జిరియా గ్రామంలో తమ నిరసన వ్యక్తం చేస్తూ విలేకరులతో మాట్లాడారు 2019వ సంవత్సరంలో 62 మంది లబ్ధిదారులకు కాలనీ కి అర్హులుగా గుర్తించి ఇల్లు అందజేస్తామని ప్రభుత్వం నిర్ధారించడం జరిగిందని అన్నారు.కాలనీకి సరిపడా స్థలం కొజ్జి రియా గ్రామంలో లేనందున కరాపాడు గ్రామంలో స్థలం కేటాయించడం జరిగిందని తెలిపారు.కానీ ఇంటి నిర్మాణ పనులు చేపట్టేందుకు కరాపాడు గ్రామానికి రాకూడదని అడ్డు తగిలారని బెదిరింపు చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు.నాటినుండి 2020 వ సంవత్సరం వరకు జగనన్న కాలనీ ఇవ్వకుండా నిలుపుదల చేశారని అన్నారు. అనంతరం రఘునాథపురం లో చేపట్టిన జి సర్వేలో 134/15 సర్వే నంబర్ లో ఎకరా 13 సెంట్లు భూమి ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు. ఈ విషయాన్ని ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ స్థలంగా గుర్తించటం జరిగిందని అన్నారు. స్థలాన్ని పిచ్చి మొక్కలు తొలగించి చదును చేయించాలని తహాసిల్దార్ లబ్ధిదారులకు తెలిపారని అన్నారు. ఈ తరుణంలో అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు వచ్చి చదును చేస్తున్న భూమి తన భూమిగ అభివర్ణించారని వివరించారు.ఈ విషయంపై తహాసిల్దార్‌కు సంప్రదించి ఆధారాలతో నిరూపించుకోవాలని తహసిల్దార్ ఆ ఇద్దరు వ్యక్తులకు సూచించారని తెలిపారు.ఇంటి స్థలాలు ఇప్పించాలని పలుమార్లు తహసిల్దార్ ను విన్నవించామని భూ సమస్య సీఎం పేస్యూ లో ఉందని అనంతరం సమస్య పరిష్కరిస్తామని తెలిపారని వివరించారు.కొద్ది రోజులకు ఆ ఇద్దరు వ్యక్తులు నకిలీ పత్రాలు సృష్టించి కోర్టులో ఆశ్రయించారని వివరించారు. నిజం నిగ్గు తేల్చేందుకు లబ్ధిదారుల అందరూ ఏకమై ఆర్.టి.ఐ యాక్ట్ 2005 ప్రకారం వివరాలు సేకరించి పరిశీలిస్తే ప్రభుత్వ భూమిగా ఉందని తెలిపారు.ఆ ఇద్దరు వ్యక్తులు ఆ భూమిపై మార్చి నెలలో కోర్టును ఆశ్రయిస్తే రెవెన్యూ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహించి నేటి వరకు కోర్టుకు కౌంటర్ ఫైల్ వేయకుండా కాలయాపన చేశారని అన్నారు.పేదలకు ఆదుకునే మనసు అధికారులకు లేదని ఈ సందర్భంగా అర్థమవుతుందని అన్నారు.ఇకనైనా 62 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాలు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడ పద్మనాభం, పనపాన విశ్వనాథం రెడ్డి, కందుల దశరథ రావు తో పాటు లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

కదంతొక్కిన అంగన్వాడీలు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలనే కోరికతో రాష్ట్ర స్థాయిలో జరిగే సమావేశానికి సమాయత్తమైన అంగన్వాడీలను పోలీసులు అడ్డుకున్నారు. దాంతో అన్ని ప్రాంతాల నుండి అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గుమి గూడారు. రైల్వే స్టేషన్ వైపుగా వెళ్తున్న వారిని నిలువరించే క్రమంలో యూనియన్ నాయకులను అదుపులోనికి తీసుకునే ప్రయత్నాన్ని పోలీసులు చేయడంతో వారు మరింత ఆగ్రహానికి లోనయ్యారు. తమ గోడు వెల్లబోసుకునే స్వేచ్ఛను హరిస్తే ఊరుకునేది లేదని పోలీసులను హెచ్చరించారు. నిరంకుశ ప్రభుత్వ పాలన, పోలీస్ జులం నశించాలని నినాదాలతో హోరెత్తించారు. పట్టణ ఎస్సై కె.గోవింద్ ఆధ్వర్యంలో పోలీసులు అంగన్వాడీ యూనియన్ నాయకులను అదుపులోనికి తీసుకోవడంతో రైల్వే స్టేషన్ నుండి బంగ్లారోడ్డు మీదుగా ఇతర కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించి పాత బస్టాండ్ కూడలికి చేరుకుని తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. దాంతో పోలీసులకు అంగన్వాడీ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. ఒకొక్కరిని పోలీస్ స్టేషన్ వైపుకు తరలించడంతో అంగన్వాడీ కార్యకర్తలందరూ పోలీస్ స్టేషన్ లోపలికి ప్రవేశించి అధికారుల సీట్ల వద్ద నిరసన తెలిపారు. అనంతరం వాళ్ళని బయటకు పంపేయడంతో స్టేషన్ బయట రాత్రి వరకూ భైటాయించి నినాదాలు చేస్తూ పోలీస్ వైఖరిని ఖండించారు. వారికి పలువురు తెలుగుదేశం పార్టీ క్యేడర్‌తో పాటు జనసేన పార్టీ ఇన్‌చార్జి దాసరి రాజు సంఘీభావం తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతు నిరసనలున చేస్తే అన్యాయంగా అరెస్టులు చేస్తారా అని ప్రశ్నించారు. పోరాడి తీరుతామని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను తక్షణం నెరవేర్చాలని, తమకు న్యాయం కావాలని అంగన్వాడీ కార్యకర్తలు డిమాండ్ చేసారు. యూనియన్ ప్రతినిధులు హైమావతి, సుబ్బలక్ష్మి, విజయ, జయలక్ష్మి, సురేఖ, జ్యోతి, ఉమారాణి, భానుప్రియ, కోమలి తదితరులు ఆధ్వర్యంలో అంగన్వాడీల నిరసన సాగింది. అంగన్వాడీల సమస్యలను తమ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని జనసేన ప్రతినిధి దాసరి రాజు అన్నారు. అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు 1000 రూపాయలు అధికంగా అందిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, వారి ప్రధాన డిమాండ్లు పరిష్కరించి న్యాయం చేయాలని ఆయన కోరారు. అంగన్వాడి టీచర్లు, ఆయాలు చేస్తున్న ఉద్యమాన్ని నీరు కార్చడం కోసం వారిని నిర్బంధించడం సరికాదని అన్నారు. అవసరమైతే జనసేన పార్టీ తరఫున అండగా ఉంటామని అంగన్వాడీ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

పలాసలో కేంద్రీయ విద్యాలయం

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ పట్టణాలతో పాటు పరిసర ప్రాంతంలో సి బి ఎస్ సి లతో కూడుకున్న కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయడానికి సన్నహాలు చేస్తున్నామని హెడ్ క్వార్టర్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సబ్ ఏరియా ఆర్మీ జనరల్ ఆఫీసర్ కమాండర్ రాకేష్ మనోజ్ వెల్లడించారు.ఆదివారం పలాస(చినబడం)లో ఆర్మీ క్యాంటీన్ సందర్శించి తనిఖీలు చేపట్టారు. అనంతర%శీ% మాజీ సైనికులు, ప్రస్తుత ఉద్యోగులు, వీర మహిళలు, వీర మాతృ మూర్తిలతో సమావేశం నిర్వహించారు. వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొంత మంది ఆర్మీ ఉద్యోగులు మాట్లాడుతూ ఆర్మీ కుటుంబాల అవసరార్థం ఆర్మీ క్యాంటీన్ ఏర్పాటు చేయడం తో తన సంతోషం వ్యక్తం చేశారు, 12 మండలాల పరిధిలో మూడు వేల మంది విశ్రాంత ఆర్మీ కుటుంబాలు ఉన్నాయని,ఇతర సౌకర్యాలకు అటు బరంపురం, ఇటు విశాఖ వెళ్లాల్సి వస్తుందని అన్నారు. విధులు ఒక ప్రాంతం లో, పిల్లలు వేరే ప్రాంతంలో చదువులు చదువుతూ చాలా కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని, అందు వలన పలాసలో ఆర్మీ పిల్లల కోసం కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు.దీనిపై ఆయన స్పందిస్తూ ఆర్మీ ఉన్నత అధికారులకు చర్చలు జరిపి పూర్తి అనుమతులు పొంది ఏర్పాటుకు సన్నాహాలు చేస్తామని హామీ ఇచ్చారు.రానున్న రోజుల్లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు పై స్పస్థత ఇస్తామని, వైద్య సేవలు నిమిత్తం పోలి క్లినిక్ పై చర్చిస్తామని అన్నారు.

పలాసలో క్యాంటీన్ మరింత విజయవంతంగా నడుపుకొని ప్రతి ఒక్కరికి సద్వినియోగం కావాలని కోరారు. ఆయనతో పాటు సికింద్రాబాద్ ఆర్మీ యూనిట్ అధికారులు ఆర్మీ క్యాంటీన్ ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలాస మాజీ సైనిక సంక్షేమ సంఘం ఇచ్చిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఇళ్ళ మన్మధరావు, సభ్యులు బంగారు బారికి(తాతయ్య), ఆర్మీ క్యాంటీన్ మేనేజర్, కార్యవర్గ సభ్యులు, సిబ్బంది మాజీ సైనికులు, మాజీ అధికారులు, వీర మహిళలు, వీర మాతృమూర్తులు, పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం కొనసాగించాలి

పెన్షనర్ల సంఘం డిమాండ్

విశాలాంధ్ర-ఆమదాలవలస: పెన్షనర్లకు పాత పెన్షన్ విధానాన్ని కొన సాగించాలని మరిఏ ఇతర సిపిఎస్, జీపిఎస్ ఒంటి విధానాలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆల్ పెన్షనర్స్ మరియు రిటైర్డ్ పెన్షనర్ల అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఆదివారం స్థానిక లక్ష్మీ నగర్ పాఠశాల ఆవరణలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురవరపు సిమ్మి నాయుడు, బొడ్డేపల్లి జనార్దన్ రావు ఆధ్వర్యంలో జరిగిన సంఘ సమావేశంలో తీర్మానం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ ఫెంక్షనర్ల సంఘాన్ని విస్మరించి నష్టదాయకమైన విధానాలు అమలుపరిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘ గౌరవ అధ్యక్షులు బొడ్డేపల్లి మోహనరావు, కోశాధికారి హెచ్ వి సత్యనారాయణ, వాసు దేవరావు, చంద్రశేఖర రావు, అప్పారావు, దన్నాను శ్రీరామూర్తి, పేడాడు వైకుంఠరావు, రాజారావు, వెంకటేశ్వర తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) అనుబంధ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్, మున్సిపాలిటీలు, నగర పంచాయతీ కార్యాలయాల వద్ద మానవహారాలు చేసేందుకు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఆదివారం స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు మానవ హారం చేపట్టారు. పారిశుధ్య, ఇంజనీరింగ్, క్లాప్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని, మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆదివారం నిరసన ధర్నా నిర్వహించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేసేవారిని పర్మినెంట్ చేయాలని, క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనం రూ. 18,500 ఇవ్వాలని, పర్మినెంట్ ఉద్యోగులకు జీపిఎఫ్ ఖాతాలు తెరవాలని, ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, మెండర్ లీవ్ బకాయిలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని, పట్టణ అవసరాలకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు డోల శంకరరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కళ్యాణి అప్పలరాజు, గౌరవ అధ్యక్షులు కొమర భాస్కరరావు, అధ్యక్షులు మాడుగుల రాఘవ, గౌరవ సలహాదారు చిక్కాల గోవిందరావు, ఆర్గనైజర్ సెక్రెటరీ రామవన. గణేష్, అర్జి పెద్దమణి, కోశాధికారి అర్జి పోలవతి, కళ్యాణ రామచంద్రరావు, వైస్ ప్రెసిడెంట్ అరుగుల రాంబాబు, కార్యదర్శి అరుగుల రమణ, కమిటీ సభ్యులు కే తారకేశ్వరరావు, అర్జి గోపి, అరుగుల కిరణ్, ఎస్కే రసూల్, కళ్యాణి సరస్వతి, పొట్నూరు సూర్యకళ, తంగిష్ నారాయణరావు, వై కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ టోర్నమెంట్లో ప్రెస్ లెవెన్ జట్టు విజయం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డిఫెండింగ్ ఛాంపియన్ ప్రెస్ లెవెన్ జట్టు ఫ్రెండ్స్ టోర్నీలో టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఆదివారం ఎచ్చెర్ల మండలం వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజ్ వేదికగా ఫ్రెండ్స్ టోర్నమెంట్ జరిగింది. ఈ టోర్నమెంట్లో నాలుగు జట్లు పోటీ పడగా ప్రెస్ లెవెన్ జట్టు 33 పరుగుల తేడాతో టైటిల్‌ను గెలిచింది. మొదటి బ్యాటింగ్ దిగిన ప్రెస్ లెవెన్ 16 ఓవర్లలో 8 వికెట్లకు 98 పరుగులు చేసింది. ఆర్ట్స్ క్రికెట్ టీం నిర్ణీత 16 ఓవర్లలో 9 వికెట్లకు 67 పరుగులు చేసింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ బుడుమూరు శ్రీరామ్ మూర్తి పాల్గొని విన్నర్స్, రన్నరప జట్లకు ట్రోఫీలను అందజేశారు. కీలక ప్రదర్శన కనబరిచినందుకు సాక్షి ఫోటోగ్రాఫర్ జయ కు ఆయన సత్కరించి బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ముడుమూరు శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ యువతలో సమైక్యత భావాలను పెంపొందించేందుకే క్రీడా పోటీలు నిర్వహించాలన్నారు. ఈ కళాశాలలో క్రీడా పోటీలు నిర్వహించడం కొత్తవి కాదన్నారు. యువతలో మానసిక ఉల్లాసం ఉత్సాహం నింపేందుకు క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. యువత దేశానికి వెన్నుముక అని యువత తలుచుకుంటే సాధించిందంటూ ఏదీ లేదని తెలిపారు. అలాంటి యువతను ప్రోత్సహించడంలో భాగంగానే ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ టోర్నీలో ఉపాధ్యాయులు శాంత రావు, సంతోష్, కిరణ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే స.హా. చట్టం అమలు

ప్రజాస్వామ్య ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి

విశాలాంధ్ర-ఆమదాలవలస: ప్రజాస్వామ్యంలో పారదర్శక పాలన కోసం రూపొందించిన సమాచార హక్కు చట్టం (సహా) 2005, పై ప్రజలకు పూర్తి అవగాహన కలిగి నప్పుడే సహా చట్టం పటిష్టంగా అమలు జరుగుతుందని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి జే శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఐక్యవేదిక ఆముదాలవలస సారధ్యంలో లక్ష్మీ నగర్ పాఠశాల ఆవరణలో సహ చట్టంపై అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు బాధ్యత లపై ప్రజలు అవగాహనా పరులు కావాలన్నారు. వ్యవస్థలోని అలసత్వం పోవాలంటే ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఉంగటి వెంకటరమణ మాట్లాడుతూ సమాచారం తెలుసుకునేందుకు దరఖాస్తు ఏ విధంగా చేయాలని వివరించారు. కార్యక్రమంలో భాగంగా సభ్యులకు బేర్ యాక్ట్ పై సభ్యులకు అవగాహన కల్పించారు. జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ ధర్మారావు, కోశాధికారి రమణమూర్తి రాంబాబు వెంకట కుమార్ ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

పైడితల్లి అమ్మవారు సిరిమాను ఉత్సవాల ప్రచార రథం

విశాలాంధ్ర-రణస్థలం: పైడితల్లి అమ్మవారు సిరిమాను ఉత్సవాల ప్రచార రథం రణస్థలంలో చేరుకున్న నేపథ్యంలో పైడితల్లి అమ్మవారి దీక్ష పీఠం వ్యవస్థాపకులు ఆర్ సూర్య పాత్రో మాట్లాడుతూ 04-10-2023 బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు పైడిమాంబ మండల దీక్ష కార్యక్రమాలు ప్రారంభవు తున్నాయని తెలిపారు. దీక్ష పాటించిన వారు 15-11-2023 విజయనగరం పైడితల్లి అమ్మవారు వనం గుడి వద్ద జరిగే అఖండ కలశజ్యోతి ఊరేగింపు, చండీ హెూమం పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని దీక్ష విరమిస్తారని తెలియజేశారు. 30-10-2023 తొలేళ్ల ఉత్సవం, 31-10-2023, సిరిమాను ఉత్సవం, 07-11-2023 తెప్పోత్సవం, 14-11-2023 ఉయ్యాల కంబాల ఉత్సవం, 15-11-2023 చండీ హెూమం దీక్షా విరమణ, పూర్ణాహుతి సినిమాను ఉత్సవాలు ముగింపు జరుగుతాయని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో వేదమూర్తి ప్రసాద్, రంగారావు పంతులు, భక్తులు పాల్గొన్నారు.

నాణ్యమైన బోధనతోనే అద్భుత ఫలితాలు

- ఆర్జీయూకేటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ కేసి రెడ్డి

విశాలాంధ్ర-ఎచ్చర్ల : నాణ్యమైన బోధనతోనే అద్భుత ఫలితాలు సాధించగలమని ఆర్జీయూకేటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ కెసి రెడ్డి అన్నారు శ్రీకాకుళం క్యాంపస్ లో ఇటీవల నియమితులైన గెస్ట్ ఫ్యాకల్టీ కి ఆదివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు చాలామంది గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వారేనన్నారు ఆరేళ్ల సమీకృత ఇంజనీరింగ్ కోర్సులో వేలాది మంది విద్యార్థులకు రెసిడెన్షియల్ తరగతుల నిర్వహణను అధ్యాపకులు ఛాలెంజ్గా తీసుకోవాలన్నారు. అధ్యాపకులు అంశాలే కాకుండా సమకాలీన అంశాలను సాంకేతికతను జోడించి బోధిస్తే విద్యార్థులకు మరింత ప్రయోజనం ఉంటుందని చెప్పారు విద్యార్థులకు ఒత్తిడి లేని బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి అన్నారు ఈ కోర్సుల్లో చేరిన వారిలో అధిక శాతం మంది ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారిని వీరికి ఉజ్వల భవిత అందిస్తే వారి కుటుంబాలు బాగుపడతాయన్నారు ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వరరావు సుధాకర్ బాబు ఏవో ముని రామకృష్ణ అకాడమిక్ డీన్ కొర్ల మోహన్ కృష్ణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

శాఖా గ్రంథాలయంలో చదవడం మాకిష్టం

విశాలాంధ్ర-రణస్థలం : శాఖా గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా ముందుగా దినపత్రికల పఠనం, కథను చదివించడం, కార్టూన్స్‌తో కూడినటువంటి పత్రికలను చదివించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో మాట్లాడుతూ చిన్నచిన్న కథల్లో వచ్చే నీతి వాక్యాలు జీవితంలో మనిషికి ప్రవర్తన పద్ధతులను నేర్పిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని బోరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997-98 విద్యా సంవత్సరములో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాబుద్ధులు నేర్పించిన అలనాటి గురువులు పూడి బాలయ్య, ఉమా మహేశ్వరరావు, సనపల రామకృష్ణ, బల్లెడ శంకర్రావులను పూర్వ విద్యార్థులు దుశ్శాలువ లతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అంద జేశారు. అనంతరం పూర్వపు విద్యార్థులు, ఉపాధ్యాయులు అలనాటి మధుర జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా తమతో చదువుకొని ప్రస్తుతం కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న స్నేహితుల కుటుంబా లను ఆర్థిక సహాయంతో ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

11వ రోజు చేరిన టీడీపీ రిలే నిరాహారదీక్షలు

విశాలాంధ్ర-కాశీబుగ్గ: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు ఆదివారం తో 11వ రోజుకు చేరుకుంది. ముందుగా దీక్షలో కూర్చున్న టీడీపీ యాదవ నాయకులకు తిలకందిద్ది దీక్షను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గౌతు శివాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస ఇంచార్జి గౌతు శిరిష, వజ్జ బాబురావు, పిరికట్ల విఠల్ రావు,లోడగల కామేష్,గాలి క్రిష్ణారావు,బడ్డ నాగరాజు,గురిటి సూర్య నారాయణ, దాసరి తాతారావు, గంగారాం, సప్ప నవీన్, సప్ప శంకర్, మల్ల శ్రీనివాస్, కొండే నర్సింహులు, కొరికాన శంకర్, దేవుడు, అంబటి కృష్ణమూర్తి, కిక్కర ఢిల్లీరావు, ఈశ్వరరావు లతో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

సముద్రంలో టీడీపీ నిరసన

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండలం ఉప్పలాం సమీపంలోని సముద్రతీరంలో టీడీపీ నేత సూరాడ చంద్రమోహన్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్ట్ చేసిందని అన్నారు. అందుకు నిరసనగా ఆదివారం సముద్రంలో పార్టీ జెండాను పట్టుకుని నిరసన తెలిపారు.

చేయూత స్వచ్ఛంధ సంస్థ సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : స్థానిక బాపూజీ కళామందిర్ లో బాలు స్వరనీరాజనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మధు కుమార్, సాయి బాబా, క్షేత్రం శర్మ ఆధ్వర్యంలో చేయూత స్వచ్ఛంద సంస్థ ఎన్నో సంవత్సరాల నుండి చేసినటువంటి సేవలకు అభినందనీయంగా ఐదుగురు సభ్యులను ఆదివారం సన్మానించారు. వీరిలో జమ్మ లక్ష్మి, బెల్లాన కళ్యాణ్, బరాటం సంగీత, కొచ్చి లింగరాజు, కొండ బాబు, పూర్ణ లు సన్మానించిన వారిలో ఉన్నారు.

పాతపట్నంలో 78 ఎన్నికల పరిస్తితి పునరావృత్తం అవుతుందా?

ఇండిపెండెంట్ అభ్యర్థి కలమట నాడు విజయం

విశాలాంధ్ర-కొత్తూరు : జిల్లాలో రాజకీయంగా కీలకమైన పాతపట్నం నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో అధికార, ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు ధీటుగా ఇండిపెండెంట్ అభ్యర్థులు కీలకం కానున్నారా అంటే ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే అలాగే అనిపిస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. 1978 ఎన్నికల్లో ఇందిరా కాంగ్రెస్ ప్రభంజనంలో కాంగ్రెస్ అభ్యర్థులు కలాపు లక్ష్మణ దాస్‌పై ఇండిపెండెంట్ అభ్యర్థి కలమట మోహనరావు విజయం సాధించారు. కాగా ఇప్పుడు ప్రస్తుత పాతపట్నం పరిస్తితి చూద్దాం. అధికార వైసీపీ సిటింగ్ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే రెడ్డి శాంతి తెలుగుదేశం సిటింగ్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తిలకు కాకుండా తమకే ఈసారి టీడీపీ టికెట్ ఇవ్వాలని ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు (ఏంజీఆర్) అడుగుతున్నారు, వైసీపీ టికెట్ కావాలని కొత్తూరు వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసి వరప్రసాద్‌రావు గట్టిగా ప్రయత్నిస్తున్నారు. వైస్ ఎంపీపీ లోతుగెడ్డ, ఎంజీఆర్‌లు ఈ విషయంలో ముందుకు సాగుతున్నారు. అయితే ఇక్కడో విషయం ప్రస్తావించాలి. తనకు టీడీపీ టికెట్ రాకుంటే ఇండిపెండెంట్‌గా పోటీలో ఉంటానని టీడీపీ టికెట్ అశావాహులు ఎంజీఆర్ ఇప్పటికే బహిరంగంగా అనేక సందర్భాల్లో ప్రకటించారు. అయితే వైసీపీ టికెట్ ఆశిస్తున్న లోతుగెడ్డ మాత్రం ఆపార్టీ టికెట్ కోరుతున్నారు గానీ ఒకవేళ రాకుంటే? ఇండిపెండెంట్‌గా పోటీలో ఉంటానని ఏ సందర్భంలోనూ, ఎక్కడా అనలేదు. ఇక రెండో ఇండిపెండెంట్ ఎవరు? అంటే... గత ఏడాదికి పైగా పాతపట్నం నియోజికవర్గంలో ఏపార్టీ అని పేరు చెప్పకా తాను రానున్న ఎన్నికల్లో పోటీ చేయడం ఖాయమని చెప్తూ ప్రముఖ విద్యావేత్త సిరిపురం తేజేశ్వర్ రావు విరివిగా గ్రామాల్లో పర్యటిస్తున్నారు. నియోజకవర్గం అభివృద్ధి తన ధ్యేయమని ప్రజలకు చెప్తున్నారు. చెప్పడమే కాదు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేసేది చెప్తూ కర పత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. ఏపార్టీ అయినా తనకు పిలిచి టికెట్ ఇస్తే సరే లేకుంటే ఇండిపెండెంట్‌గా పోటీలో ఉంటానని సిరిపురం అనేక సందర్భాల్లో ప్రకటించారు. తను అనుకున్న దిశగా ఆయన ముందుకు సాగుతున్నారు. ఈవిధంగా ఇండిపెండెంట్‌గా. అయినా పోటీలో ఉంటామని ప్రకటించిన ఎంజీఆర్, సిరిపురంలు పాతపట్నం నియోజక వర్గంలో అందరికీ సుపరిచితులుగా హీరోలుగా మారారు. ఎంజీఆర్ అయితే టీడీపీలో తనకంటూ ఒక చిన్నదో? పెద్దదో? ఒక వర్గాన్ని, అనుచరులను ఏర్పరుచుకున్నారు. ఇప్పుడు ఇంతకముందు ప్రస్తావించినట్లు ఎంజీఆర్, సిరిపురంలు ఎన్నికల్లో ఇండిపెండెంట్‌లుగా పోటీలో ఉంటే అధికార వైసీపీకి, ప్రతిపక్ష టీడీపీ అభ్యర్థులకు కొంతలో కొంత ఓట్లుపరంగా నష్టమేనని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఎంజిఆర్, సిరిపురంలు ఆర్థికంగా గట్టి నేతలే వైసీపీ, టీడీపీ పార్టీలో కొంత వర్గ విభేదాలున్నాయి. వైసీపీ సిటింగ్ అభ్యర్థి రెడ్డి శాంతి, టీడీపీ సిటింగ్ అభ్యర్థి కలమట వెంకటరమణలను వ్యతిరేకించే వర్గాల ప్రజల ఓట్లు ఇటు ఎంజీఆర్‌కో.. అటు సిరిపురంకో పడే అవకాశాలున్నాయని పలువురు భావిస్తున్నారు. ఇలా జరిగితే 1978 ఎన్నికల ఫలితాలు పునరావృతం అయినా కావచ్చునని చరిత్ర పునరావృతం అంటే ఇలాగే ఉంటుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారేమో? ఏది జరుగుతుందో వేచిచూడాలి.

దోపిడీ రాజ్యంలో న్యాయానికి సంకెళ్ళు

టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు రమేష్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడపాల్సిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు దోపిడి ముఠాగా ఏర్పడి రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజల సొమ్మును కాజేస్తూ చేస్తున్న అరాచక పాలన పై తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు బాబుష్యూరిటీ కార్యక్రమం ద్వారా తెలియపరుస్తుంటే అక్రమ అరెస్టు చేసి ప్రజల పక్షాన పోరాడే నేతను అరెస్టు చేసి న్యాయానికి సంకెళ్ళు వేశారని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ టెక్కలి నియోజకవర్గ టీడీపీ నాయకులు ఆదివారం నిర్వహించిన రిలే నిరాహార దీక్ష విస్తృత ప్రదర్శనంగా కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మారాలని, సైకో సీఎం జగన్ కనుసన్నల్లో సిఐడి అధికారుల పని చేసి చంద్రబాబును అక్రమ అరెస్టు చేయించడం బాధాకరమన్నారు. మా నేతను విడుదల చేసే వరకు ఉద్యమం కొనసాగిస్తామని, రాక్షస పాలనలో ప్రజలు విసిగిపోయారని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ రూపు రేఖలు కనుమరుగవుతాయని ఆయన అధికార పార్టీపై మండిపడ్డారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని లేకుంటే ఉద్యమం మరింత తీవ్రత చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, టెక్కలి మండల పార్టీఅధ్యక్షుడు బగాది శేషు, సంతబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షుడు జీరు భీమారావు, టీడీపీ నాయకులు సంబాళ్ళ శ్రీనివాస్, గొండు లక్ష్మణరావు, దేవాది సింహాద్రి, బాడాన రవణమ్మ, రెడ్డి అప్పన్న, హనుమంతు అప్పలరాజు, మోది రామచంద్రరావు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పనితీరు ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి : ఎంపీపీ మురళీధర్

విశాలాంధ్ర-నరసన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం పనితీరును ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని ఎంపిపి, ఆరంగి మురళీధర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల పరిషత్ పాలకవర్గం ప్రమాణ స్వీకారాం చేసి, నేటికి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ద్వితీయ వార్షికోత్సం వేడుకలు ఆదివారం ఎంపిపి, ఆరంగి మురళీధర్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు ప్రజలకు తెలియచెప్పి, రానున్న శాశనసభ ఎన్నికల్లో వైసిపిని గెలుపించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపిటిసిలందరికీ శాలువ కప్పి, సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి, చింతు అన్నపూర్ణ, వైస్ ఎంపిపి, పాగోటి జయలక్ష్మీ, వైసిపి ప్రతినిధులు, కె.సిహెచ్.బి.గుప్తా, చింతు రామారావు, పాగోటి రాజారావు, రాజాపు హైమావతి, చింతల వెంకటరమణ, రాజాపు అప్పన్న, యాళ్ళ కృష్ణంనాయుడు, బార్ల వేణుగోపాలరావు, సురంగి నర్సింగరావు, వైశ్యరాజు కేశవరాజు, పొట్నూరు సాయిప్రసాద్, బొబ్బాది ఈశ్వరరావు, సాసుపల్లి కృష్ణబాబు, షేక్ బాబ్జీ, బగ్గు రమణయ్య, యాబాజి రమేష్, పతివాడ గిరీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఆర్మీ మేజర్ జనరల్ పర్యటన

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ఉదయం 9 గంటలకు మేజర్ జనరల్ రాకేష్ మనోచ, సేనా మెడల్, విశిష్ట సేవా మెడల్ సతీ సమేతంగా శ్రీకాకుళం జిల్లా విచ్చేశారు. ఆయన తో పాటు కల్నల్ వి జయన్ మరియు స్టేషన్ హెడ్ క్వార్టర్స్ విశాఖ నుంచి కల్నల్ పాండే కూడా చేరుకున్నారు. వీరిని జిల్లా హైవే దగ్గర పోలీస్ వారి ప్రోటోకాల్ వెహికల్ ఫాలో అయ్యిందని జిల్లా మాజీ సైనికుల సమాఖ్య అధ్యక్షుడు పూర్ణ చంద్ర రావు కటకం తెలియజేశారు. మన జిల్లా లో నున్న రెండు మిలిటరీ క్యాంటీన్ లు ఒకటి పలాస లో ఇంకొకటి శ్రీకాకుళం లో,ఈ క్యాంటీన్ ల ను ఇన్స్పెక్షన్ తో పాటు జిల్లా లో వున్న మాజీ సైనికుల ను మరియు వీర నారీ మణుల వెల్ఫేర్ మరియు సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. మేజర్ జనరల్ మాజీ సైనికులకు వీర నారీ మణులకు ఏ విషయంలో నైన నేను వున్నానని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో నలుగురు వీర నారీ మణులకు ఒక్కొక్కరికి 15 వేలు రూపాయల చెప్పున చైర్మన్ ఫ్యామిలీ వెల్ఫేర్ తెలంగాణ ఆంధ్ర సబ్ ఏరియా శ్రీమతి పూజ మనోచా చేతి మీదుగా చెక్కు లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎ. శైలజ, జిల్లా ఇ.సి.ఎచ్.ఎస్. పోలిక్లినిక్ అధికారి విశ్రాంత కల్నల్ ఎమ్. నారాయణ రావు, జిల్లా మాజీ సైనికుల సమాఖ్య చైర్మన్ వెటరన్ గ్రూప్ కెప్టన్ పి. ఈశ్వర రావు, జిల్లా మాజీ సైనికుల సమాఖ్య అధ్యక్షుడు పూర్ణ చంద్ర రావు కటకం, జిల్లా యూనిట్ రన్ క్యాంటీన్ మేనేజర్ టి. కృష్ణా రావు, జిల్లా మాజీ సైనికుల సమాఖ్య హానరరీ చైర్మన్ ఎస్.ఎస్.ఎల్.మూర్తి మరియు జిల్లా నలుమూల నుంచి మాజీ సైనికులు మరియు వీర నారీ మణులు పాల్గొన్నారు.

ఎ-గ్రేడ్ పద్దతిలో ప్రకృతి వ్యవయం సాగు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ప్రకృతి వ్యవసాయ పద్దతిలో వరి పంటను ఎ - గ్రేడ్ మోడల్ పద్దతిలో సాగు చేయడం వలన అదనపు ఆదాయాన్ని రైతులు పొందవచ్చునని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యల్.టు.డిజిటల్ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా యూనిట్ ఇన్‌ఛార్జి నక్క చిరంజీవి మాట్లాడుతూ ఆమదాలవలస మండలం చేపేసపేట గ్రామంలో మా సిబ్బంది సురేష్ కాంపాక్ట్ బ్లాక్ పరిధిలో రైతులతో గట్లు పై బహుళ పంటల పద్దతిలో పలు రకాల కూరగాయలను వేసుకుని సాగు చేసుకుని అదనపు ఆదాయాన్ని కూడా రైతులు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విధంగా చేయడాన్ని ఎ- గ్రేడ్ మోడల్ అంటారని తెలిపారు. క్షేత్రస్థాయిలో రైతులతో మోడల్స్ విధానంలో పంటల సాగును చేసేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గట్లపై రైతులతో వేయించినటువంటి పలు రకాల కూరగాయలను రైతులు రోజు తీయడం జరుగుతుందని వారు ఇంటి అవసరాలకి కూరగాయలను ఉపయోగించగా మిగిలినవి అమ్ముకోవడం ద్వారా వాళ్లకి అదనంగా ఆదాయం వస్తుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

రెండు వేల మందికి అన్నదానం

విశాలాంధ్ర-మెళియాపుట్టి : మెళియాపుట్టి మండల కేంద్రంలో వినాయక చవితి వేడుకల సందర్భంగా ఆదివారం నాడు 2 వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు నిర్వహించారు. వినాయక పూజ కార్యక్రమంలో భాగంగా గణేష్ యువజన సంఘం సభ్యులతోపాటు భక్తుల సహకారంతో వినాయక పూజ కార్యక్రమాల నిర్వహణలో భాగంగా మూడు రోడ్డుల కూడలి వద్ద అన్నదాని కార్యక్రమాన్ని సైతం నిర్వహించారు. యువత మాట్లాడుతూ ఆదిదేవుడిగా నీరాజనాలు అందుకునే గణేశుని ఆశీస్సులతో ఎవరికి ఎక్కడ ఎటువంటి విఘ్నాలను లేకుండా కలసికట్టుగా ముందుకు సాగుదాం అన్నారు.

రాజారావుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-సోంపేట : రాష్ట్ర మత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావుకు తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో ఆదివారం ఘన సన్మానం జరిగింది. హైదరాబాద్ డిఫెన్స్ కాలనీలో నిర్వహిస్తున్న శ్రీవరసిద్ధి వినాయక ఉత్సవాల్లో కమిటీ ప్రతినిధి కోదండ కృష్ణ ఆధ్వర్యంలో ఈ సన్మానం నిర్వహించారు. సోంపేట పరిసర ప్రాంతాల్లో మద్దు రాజారావు అందించిన సేవలను గుర్తు చేస్తూ ఆయనను అభినందించారు. కార్యక్రమంలో యతిరాజు భాగవతార్, ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

లైట్లను లయన్ డా॥ మిశ్రో వితరణ

విశాలాంధ్ర-ఎల్ఎన్‌పేట : లక్ష్మీనర్సుపేట గ్రామంలో కస్తూర్బగాంధీ బాలిక విద్యాలయం (కె.జీ.బి.వి)నకు లయన్స్‌క్లబ్ వైస్ ప్రెసిడెంట్, దివ్యాంగ ఉద్యోగ సంఘ నాయకుడు, ప్రముఖ సామాజిక కార్యకర్త, సక్షమ్ జిల్లా కన్వీనర్ లయన్ డా॥ఎం.కె మిశ్రో లైట్లను వితరణ చేసారు. ఈ కార్యక్రమంసందు ఎస్.ఓ ఎమ్.వి అంబికా, టీచర్లు లక్ష్మీ, మాలతి, లీలావతి, నిర్మళ, కరుణ తదితరులు పాల్గొన్నారు.

కలమటకు పలువురు పుట్టినరోజు శుభకాంక్షలు

విశాలాంధ్ర-కొత్తూరు : మాజీ ఎమ్మెల్యే కలమట మోహనరావు కుమారుడు వీఆర్వో కలమట రమేష్ బాబు పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఆయన స్వగృహంలో ఘనంగా జరిగాయి. పలువురు వైసీపీ నాయుకులు, శ్రేయోభిలాషులు రమేష్ బాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రమేష్ బాబు సతీమణి కలమట సుప్రియ మాతల గ్రామ సర్పంచ్‌గా ఉన్నారు. ఆమె వైసీపీ పార్టీలో కొనసాగుతున్నారు. రమేష్ బాబును అభినందించిన వారిలో వైసీపీ యువ నాయుకులు పియేసియేస్ డైరెక్టర్ గార రాజుల నాయుడు తదితరులున్నారు.

బాబుకు మద్దతుగా పట్టణ ట్రేడర్లు

విశాలాంధ్ర-ఆమదాలవలస: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మద్దతుగా పట్టణ ట్రేడర్స్ ఆదివారం నిరసన దీక్షలో పాల్గొన్నారు. మేము సైతం బాబు కోసం అంటూ పట్టణ వ్యాపార వర్గాలు ట్రేడర్స్ పాల్గొన్నారు. కళింగ వైశ్య కులాన్ని బీసీ లో చేర్చిన చంద్రబాబు నాయుడుకు అండగా కళింగ కోమట్ల ఉంటారని పొట్నూర్ రమేష్ తెలిపారు. రోజు రోజుకి అన్ని వర్గాల మద్దతు చంద్రబాబు నాయుడుకు లభించడంతో వైసీపీ వెన్నులో వణుకు పుడుతుందని, ఈ మిస తోనే రోజుకు ఒక అక్రమ కేసు బనాయిస్తున్నారని పార్టీ కార్యాలయ కార్యదర్శి మొదలవలస రమేష్ అన్నారు అన్నారు. సిల్లా గురునాథం,జిడి ప్రసాద్, బోయిన వెంకట బాల, పట్టణ మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఈ దీక్షలో పాల్గొన్నారు.

గణనాధునికి పూజలు... ఊరేగింపులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మండలంలో పలుచోట్ల కొలువుదీరిన గణనాధులు ప్రత్యేక పూజలు అందుకుంటున్నారు. ఆదివారం బొజ్జ గణపయ్యలను ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే అన్నదానాలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వివిధ రూపాల్లోని ప్రతిమలను దర్శించుకుంటున్నారు. కొన్ని విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. డప్పు శబ్దాలు, యువకులు కేరింతల నడుమ ఊరేగింపు సందడి సాగింది. ముఖ్యంగా మేజరు పంచాయతీ పరిధిలో విద్యుత్ నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద సుమారు 3వేలు మందికి ఆదివారం అన్నధానం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కమిటీ సభ్యులు లఖినేని కరుణాకర్, ఎల్. గోవిందరావు, పి. మాధవరావు, సామ సంజీవరావు, మురళి, ఆర్. రంగారావు, అప్పన్నలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అలాగే మేజరు పంచాయతీ పరిధిలో సూర్యరత్న మోడ్రన్ రైస్‌మిల్లు అవరణలో ఏర్పాదు చేసిన వినాయక విగ్రహం వద్ద సుమారు 5వేలు మందితో భారీ ఎత్తున అన్నధాన కార్యక్రమం సకాల భక్తుల వైకుంఠరావు, వారి కుమారుల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర-పలాస: పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 1968-78 విద్య సంవత్సరం లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో కలిసి వారి తీపి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు ఆత్మీయ అలింగనం చేసుకొని వారి చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు అప్పటి విద్యార్థి,విద్యార్థులు మాట్లాడుతూ వారి జీవన విధానాలు స్థితిగతులు మిగిలిన వారి జీవన విధానాలతో అడిగి తెలుసుకొని సంబరపడ్డారు. అదే విధంగా అప్పట్లో తనతో కలిసి చదువుకున్న వారిలో కీర్తిశేషులు అయిన వారి పేర్లను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు అనంతరం వారు చదువుకున్న పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి వారి తరగతి గదులను పరిశీలించి అప్పటి కళాశాల పరిస్థితి ఇప్పటి కళాశాలకు మార్పును గుర్తించి సంతోషపడ్డారు. ఈ కార్యక్రమంలో పెంట రవికుమార్, కొంచాడ సోమేశ్వరరావు, పెంట విజయకుమార్, డోకి శంకరావు, పెంట తిరుమల రావు,రామకృష్ణ పండిట్,తంగుడు కామరాజు,వూళ్ల గోపి, యాళ్ల మహాలక్ష్మి, కోరాడ ఝాన్సీ రాణి, ఆశీ తులసి భాయ్, బరాటం సునీత తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్ ఆఫ్ లివింగ్ హ్యాపీనెస్‌పై అవగాహన

విశాలాంధ్ర-పలాస: పలాస శివాజినగర్‌లో ఆదివారం స్వస్తి పిరమిడ్ ధ్యాన్ కేంద్రం వద్ద ఆర్ట్ అఫ్ లివింగ్ హ్యాపీనెస్ ప్రోగ్రాం పై అవగాహనా సదస్సు ను విశాఖ కు చెందిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ సీనియర్ ఫ్యాకల్టీ టీచర్ టి.అరుణ కుమారి నిర్వహించారు. యోగా, ధ్యానం యొక్క ఉపయోగాలను ఆట పాటలతో ఉల్లాసంగా ఎలా ఉండాలో తెలియజేసారు. ఈ హ్యాపీనెస్ యోగా శిక్షణా తరగతులు మూడు రోజులపాటు ఈనెల 30 వ తేదీ నుంచి వచ్చే నెల రెండవ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని ఏ ఓ ఎల్ టీచర్ సురేంద్ర తెలియజేసారు. మరిన్ని వివరాల కోసం7989752675 నెంబర్ కు సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమం లో ఎం పి డి ఓ ఎన్. రమేష్ నాయుడు, ఏ ఓ ఎల్ టీచర్స్ సురేంద్ర, సందీప్, గోవింద్, వాలంటీర్లు బాలనంద్, వీరన్న, శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుపై న్యాయవాదులు నిరసన

విశాలాంధ్ర -అరనవల్లి: ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్టు చేసిన సైకో జగన్ పోవాలని, సైకిల్ రావాలని జిల్లా న్యాయవాదులు నిరసన తెలియజేశారు. చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ జిల్లా న్యాయవాదులు ఆదివారం స్థానికి 80అడుగుల రోడ్డులో గల టీడీపీ జిల్లా కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. వీరికి స్థానిక మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి గుండ లక్ష్మీదేవి, నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్‌లు సంఘీభావం పలికారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి మాట్లాడుతూ నీతి, నిజాయతీ గల వ్యక్తి చంద్రబాబు నాయుడని. అలాంటి వ్యక్తిని అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. ఇది ప్రజలు గమనిస్తున్నారని, మా అధినేత చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆమె తెలిపారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలంటూ నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అధిక సంఖ్యలో న్యాయవాదులు, టీడీపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారత్‌లో సంపూర్ణ ఆరోగ్య : ఫార్మసిస్టులదే ప్రధానపాత్ర

విశాలాంధ్ర-కాశీబుగ్గ : వైద్యులు మందులతో రోగులకు ప్రాణం పోస్తే ఆ మందులకు ప్రాణం పోసేది ఫార్మసిస్టులేనని, వారే ప్రధాన పాత్ర పోషిస్తున్నారని ఫార్మసీ సంఘ నాయకులు బోనెల గోపాల్ అన్నారు.ప్రపంచ ఫార్మసీ డే సందర్భంగా ఆదివారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ప్రపంచ ఫార్మసిస్టులందరూ సమాజంలో తమ వంతు బాధ్యతగా కోవిడ్ లాంటి విపత్తు సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి వ్యాక్సినేషన్ ,మందులు తయారీ ,మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లో పని చేస్తూ సేవలు చేశారని అన్నారు. క్రిమికల్ ఫార్మసిస్ట్ గా హాస్పిటల్ ఫార్మసిస్టుగా ఇండస్ట్రీలు సైంటిస్టులుగా కౌన్సిలింగ్ రీసెర్చ్ ఫార్మసిస్టులుగా పని చేస్తూ సేవలు అందించారు అన్నారు.మెరుగైన సేవలందిస్తూ ఆరోగ్య సమాజం కోసం తమ వంతు పాత్ర డాక్టర్లు నర్సులు తో కలిసి పనిచేస్తున్నారని అన్నారు. ,డ్రగ్ డిస్పెన్సి, వ్యాక్సినేషన్, కమ్యూనికేబుల్ నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్, కుటుంబ నియంత్రణ వివిధ రకాల శాఖలలో తనదైన శైలిలో కృషి చేస్తున్నారని అన్నారు. 2014 సర్వే ప్రకారం 60 శాతం మెడికేషన్ తెరఫీలో ఫార్మసిస్టులు పనిచేస్తున్నారని, 33 శాతం ఇమ్యునైజేషన్ లో పనిచేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో డాక్టర్లు జబ్బు పేరు మాత్రమే రాస్తారు మిగతా మందులు వివరాల బాధ్యత, మందులు ఇచ్చే సమయంలో రోగికి డోసేజ్ కౌన్సిలింగ్ చేయడం వంటి బాధ్యత ఫార్మసిస్టులదే అని అన్నారు. ప్రపంచంలో అతి భయంకర సాధారణ జబ్బులు, అంటు రోగాలు వచ్చేటప్పుడు ఉదాహరణకు కరోనా లాంటి సమయంలో ఫార్మసిస్టుల యొక్క పాత్ర, బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుందని అన్నారు.రాబోయే తరాలకు ఫార్మసీ రంగం అభివృద్ధి చెందడానికి మరింత అవకాశం ఉందని దీని కోసం హెల్త్ సిస్టం లో మరింత ఉన్నతమైన వృత్తిగా మార్చుటకు ప్రభుత్వాలు ముందుకు వచ్చి ఈ రంగాన్ని బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని గోపాల్ అన్నారు.

చలో కలెక్టరేట్ విజయవంతం చేయండి : ఫ్యాప్టో

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : రాష్ట్ర ఫ్యాప్టో మరియు సి.పి.యస్.ఈ.ఏ. పిలుపు మేరకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు సి.పి.యస్.కు ప్రత్యామ్నాయంగా జి.పి.యస్.ను అమలు జరిపేందుకు కేబినెట్ చేసిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ, సి.పి.యస్.కు ప్రత్యామ్నాయంగా ఓ.పి.యస్.ను రాష్ట్రంలో అమలు చేయాలని ఈనెల 25, సోమవారం చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఫ్యాప్టో చైర్మన్, సెక్రటరీ జనరల్ మజ్జి మదన్మోహన్, కొమ్ము అప్పలరాజు లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా లోని ఫ్యాప్టో భాగస్వామ్య సంఘ సభ్యులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు మరియు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి FORTO and CPSUS సంఘాలు కూడా హాజరు అవుతున్నట్లు తెలియజేశారు.